ప్రజాశక్తి
బుధవారం 27 మార్చి 2024 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా





అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా

ఎపి, తెలంగాణా సరిహద్దు జిల్లాల సమీక్షలో కలెక్టర్ డిల్లీరావు

ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల మధ్య సమన్వయానికి చర్యలు



రెండు జిల్లాల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని, అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్టులతో నిఘాను కట్టుదిట్టం చేశామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోని రామ్‌కో లెర్నింగ్ సెంటర్ సమావేశ మందిరంలో ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణా రాష్ట్రం సూర్యాపేట జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈసమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, ఎస్.వెంకటరావు, ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా, సూర్యాపేట జిల్లా ఎస్‌పి బికె.రాహుల్ హెగ్డే, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌ఒలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటి, కమర్షియల్ ట్యాక్స్, జిఎస్‌టి, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారం తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించే క్రమంలో ఇసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు జిల్లాల సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి నిఘాను పటిష్టం చేశామని, రెండు జిల్లాల అధికారుల మధ్య మంచి సమన్వయంతో, సమాచార మార్పిడితో సహకారంతో మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బందాలు (ఎఫ్ఎస్‌టి), స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు (ఎస్ఎస్‌టి) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముక్త్యాల, గరికపాడు, వత్సవాయి తదితర చెక్‌పోస్టులు ముఖ్యమైనవని, చాలా కీలకమైన గరికపాడు చెక్‌పోస్టును ఇప్పటికే బలోపేతం చేశామని, అవసరం మేరకు మరింత విస్తరించనున్నామని తెలిపారు. ఈచెక్‌పోస్టులు 24 గంటల పాటు పనిచేస్తున్నాయన్నారు. సరిహద్దు ప్రాంత గ్రామాల్లో గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా చర్యలు తీసుకోవాలని డిల్లీరావు సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా సిపి కాంతిరాణా టాటా మాట్లాడుతూ నాలుగైదు పోలీస్ స్టేషన్ల పరిధిలో 5 ఉమ్మడి చెక్‌పోస్టులు ఉన్నాయని, 9 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతోపాటు మరో ఆరు చెక్‌పోస్టులు జిల్లాలోపల పనిచేస్తున్నాయని, అవసరం మేరకు వీటి సంఖ్య పెంచుతామని తెలిపారు. గత పదిరోజుల్లో ఎన్టీఆర్ జిల్లాలో రూ. 1.5 కోట్ల నగదుతోపాటు మొత్తం దాదాపు రూ.3.60 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు తెలిపారు. గరికపాడు చెక్‌పోస్టు వద్ద రూ. 50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు సీజ్ చేసినట్లు వివరించారు. ఈసమావేశంలో నందిగామ ఆర్‌ఒ ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌ఒ జి.వెంకటేశ్వర్లు, కోదాడ ఆర్‌డిఒ సీహెచ్.సూర్యనారాయణ, ఎన్‌టిఆర్ జిల్లా ఎడిపిసి, పోలీస్ నోడల్ అధికారి ఎం.కష్ణమూర్తినాయుడు, ఎల్‌డిఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద కలెక్టర్, సిపి తనిఖీలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా మంగళవారం జిల్లాలోని పలు చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులోని అంతర్రాష్ట్ర సరిహద్దు గరికపాడు– చిల్లకల్లు బోర్డర్ చెక్‌పోస్టు, ముక్త్యాల, గంద్రాయి బోర్డర్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఎట్టకేలకు ధాన్యం బకాయిలు జమ

కృష్ణాజిల్లాలో 17,079 మందికి రూ.355.40 కోట్లు చెల్లింపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఆర్‌బికెల ద్వారా ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో రెండు నెలల తర్వాత ఎట్టకేలకు ప్రభుత్వం నగదు జమ చేసింది. కృష్ణాజిల్లాలోని 17,079 మంది రైతుల ఖాతాల్లో రూ.355.40 కోట్లను మంగళవారం జమ చేసింది. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ గత ఏడాది నవంబర్ 15 నుంచి ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరి 13, 19 తేదీల్లో రెండు దశలుగా ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు జమైంది. అయితే జనవరి 19 నుంచి ధాన్యం విక్రయించిన రైతులకు నగదు జమ చేయడంలో ప్రభుత్వం 66 రోజులపాటు జాప్యం చేసింది. దీంతో రబీ పంటల పెట్టుబడుల కోసం కౌలు రైతులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధాన్యం బకాయిలను చెల్లించాలని కోరుతూ స్పందనలో పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. అలాగే ఎపి కౌలు రైతు, రైతు సంఘాల ఆధ్వర్యాన రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించారు. సంస్థ జిల్లా మేనేజర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందించారు.

సీటు దక్కినా ఆందోళనలోనే వసంత

ఎవరికి వారే యమునా తీరేగా టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాలు టిడిపికి సమస్యాత్మకంగా మారాయని ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. గ్రూపులుగా విడిపోయి ఉండటం, ఒకరంటే మరొకరికి గిట్టక పోవడం, భేదాభిప్రాయాలు తీవ్రస్థాయిలో ఉండటంతో ఎవరికి వారే యమునాతీరే అన్నట్టు ఉన్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఏళ్ల తరబడి టిడిపినే నమ్ముకొని, పార్టీ అభివృద్ధికి పని చేసిన వారిని పక్కన పెట్టి ప్రత్యర్థి పార్టీ నుంచి వచ్చిన వసంత కృష్ణప్రసాద్‌కు చంద్రబాబు మైలవరం టికెట్ కేటాయించడాన్ని ఆ పార్టీ నేతలు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. ఈనేపథ్యంలో అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నేతలు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పోవడం వసంతకు సవాల్‌గా మారింది. వసంత రాకను తొలి నుంచి మాజీ మంత్రి దేవినేని ఉమా, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు వ్యతిరేకిస్తూ వచ్చారు. చివరికి దేవినేని ఉమా, బొమ్మసాని జతకట్టారు. అయితే అధిష్టానం వసంతకే టికెట్ కేటాయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వసంతకు, దేవినేనికి, బొమ్మసానికి మధ్య అంతరం పెరిగింది. బొమ్మసాని సద్దుమణిగి వసంతతో కలిసినా దేవినేని మాత్రం ఇంకా బీష్మించుకునే ఉన్నారు. వారు కలవడం అంత ఈజీ కాదని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. దేవినేనిని కూడా త్వరలో వసంత కలుస్తారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మరి ఆయన సహకరిస్తారా లేదా అన్నది ఆ పార్టీ శ్రేణుల్లో ప్రశ్నార్థకంగా మారింది.

ఆటోనగర్లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ కానూరు ఆటోనగర్లో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఆయిల్ శుద్ధి కేంద్రంలో భారీగా మంటలు చెలరేగాయి. స్థానికుల కథనం ప్రకారం....వివిధ కంపెనీల్లో వినియోగించిన మడ్ ఆయిల్‌ను ఈ కేంద్రంలో శుద్ధి చేసి గ్రీజు తయారు చేస్తారు. ప్రతిరోజు ఉదయం గ్రీజు శాంపిల్స్‌ను పరీక్షిస్తారు. మంగళవారం కూడా సిబ్బంది వచ్చి పరిశీలించారు. అయితే షార్ట్ సర్క్యూట్ కారణంంగా హఠాత్తుగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలతో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. స్థానికుల ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఫోమ్‌ను వినియోగించి ఐదు ఫైరింజన్ల సహాయంతో సుమారు గంటన్నర పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సంఘటనా స్థలాన్ని అగ్నిమాపక శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ గ్రీజ్ కావడంతో మంటల ధాటికి డ్రమ్ములు ఎగిసి పడ్డాయని తెలిపారు. పెద్దఎత్తున ఎగిసిన మంటలు, పొగలతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.



సిఎం సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - విజయవాడ : తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి సమక్షంలో మంగళవారం విజయవాడ నగరానికి చెందిన పలువురు టిడిపి మాజీ కార్పొరేటర్లు, జనసేన నాయకులు వైసిపిలో చేరారు. జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి బత్తిన రాము, టిడిపి మాజీ కార్పొరేటర్లు గండూరి మహేష్, నందెపు జగదీష్, మాజీ కోఆప్షన్ సభ్యులు కొక్కిలిగడ్డ దేవమణి, టిడిపి రాష్ట్ర బిసి సెల్ సెక్రటరీ కోసూరు సుబ్రహ్మణ్యం (మణి), మాజీ డివిజన్ అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు....సిఎం సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని నాని, ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంఎల్‌సి రుహుల్లా, వైసిపి విజయవాడ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ పాల్గొన్నారు.



సిఎం జగన్ సమక్షంలో చేరిన నేతలు

కిడ్నీవ్యాధితో మరొకరు మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు దళితవాడకు చెందిన బొబ్బలపాటి రామ స్వామి (బాబురావు) (54) కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. కుటుం సభ్యుల కథనం ప్రకారం...రామస్వామి లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. గత కొంత కాలంగా కిడ్ని వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స పొందినా ఫలితం లేకపోవడంతో మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రామస్వామి మతదేహాన్ని సిపిఎం మండల నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సంభవిస్తున్న కిడ్నీ మరణాలు ప్రభుత్వ హత్యలేనన్నారు. కిడ్నీ మరణాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కిడ్నీ వ్యాధితో మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ఎకరం వ్యవసాయ భూమి, రూ.5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం 6.35
సహర్ : గురువారం ఉదయం 4.51

అంత్యక్రియలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఏ.కొండూరు : మండలంలోని చీమల పాడు హరిజనవాడలో కిడ్నీ వ్యాధితో మృతి చెందిన బొబ్బలపాటి రామస్వామి (54) మట్టి ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు చీమలపాడు సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు రూ.పదివేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల వల్ల చిన్న వయసులోనే పలువురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జెడ్పిటిసి భూక్య గనియ పిఎసిఎస్ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు మొక్కల కత్తి సంసోను ఎంపిటిసి కోలా నాగలక్ష్మి నరసింహారావు సచివాలయ కన్వీనర్ షేక్ షాజహాన్ పాలెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలి'

ప్రజాశక్తి - మైలవరం : వాలంటీర్లపై హేయమైన విమర్శలు చేసిన టిడిపి నాయకులు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బే షరతుగా క్షమాపణలు చెప్పాలని వైసిపి మైలవరం నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోవిడ్లను సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చటం దుర్మార్గమన్నారు. రూ.5 వేలతో నిస్వార్థంగా సేవలందిస్తున్న వాలంటీర్లు కించపరిచేలా మాట్లాడటం టిడిపి నాయకులకు చెల్లిందన్నారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని టిడిపి నాయకులు ఆరోపణంలో వాస్తవం లేదన్నారు.


ఆత్మీయ సమావేశం


మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్య మంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, రామచంద్రుని పేట గ్రామాలలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్యతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 99 శాతం హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. 58 నెలల కాలంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని గ్రామాలలోని ప్రజలకు వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని చెప్పారు.

శ్రీ వేణుగోపాలుని కళ్యాణం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రముఖ సుప్రసిద్ధ దేవాలయంగా వెలసిల్లుతున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి తిరుకళ్యాణం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ముందుగా, శ్రీ స్వామివారి ఆలయం నుండి పెండ్లి కుమారుడైన శ్రీకష్ణుడు, గరుడ వాహనంపైన పెండ్లి కుమార్తెలైన రుక్మిణి సమేత సత్యభామలను ప్రత్యేకంగా అలంకరించబడిన పల్లకిలో ఉంచి, పురవీధులలో నుండి కళ్యాణ మండపానికి వచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రాజగోపాలచార్యులు, శిష్యబృందం కళ్యాణం నిర్వహించారు. 200 మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. సిపి క్రాంతి రాణా టాటా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అక్రమంగా మట్టి తవ్వకాలు


అదుపులోకి తీసుకున్న జెసిబి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రంగాపురం గ్రామంలో జంటకుంట చెరువు నుండి అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయనే సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు జెసిబిని అదుపులోకి తీసుకుని పోలీసు వారికి అప్పగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికుడు సురేష్‌కు నివాళి


మృతదేహాన్ని సందర్శించిన బాబూ రావు; అంతర్‌చిత్రంలో సురేష్‌కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ కార్మికుడు సురేష్ కుమార్ (48) మంగళవారం మృతిచెందారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పిన్న వయసులోనే అనారోగ్యంతో మృతిచెందడ బాధాకరమని ఆయన అన్నారు. పని ఒత్తిడి కారణంతోనే కార్మికులు చిన్నవయసులో మృతిచెందుతున్నారని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్‌లో పనిచేస్తూ మృతిచెందిన సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని మున్సిపల్ అధికారులకు ఫోన్ ద్వారా విన్నవించారు. జనవరి నెలలో పిల్లి నరసింహారావు అనే వాటర్ సప్లై కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందాడని గుర్తుచేశారు. అనారోగ్యంతో ఉన్న సురేష్‌కు ప్రయివేటు ఆస్పత్రిలో వైద్యం చేసేందుకు ఇఎస్‌ఐ ఆమోదం కోసం పదే పదే తిప్పటం బాధాకరమన్నారు. కొన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో లేవని కార్మికుల కుటుంబ సభ్యుల నుండి ఫీజులు వసూలు చేయడం, మందులు కొనుగోలు చేయించడం దారుణమన్నారు. వైద్యం కోసం ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి మార్చవలసిన పరిస్థితి ఉందన్నారు. సురేష్ కుటుంబ సభ్యులకు అయిన వైద్య ఖర్చులను పూర్తిగా ఇఎస్‌ఐ తిరిగి చెల్లించాలని కోరారు. ఆప్కాస్ ద్వారా కార్మికుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశమివ్వాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు నాయకులు ఎంవి రమణ, మున్సిపల్ కార్మిక నేత జయపాల్ తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా రథోత్సవం


రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఆలయాధికారులు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం రాత్రి నేత్ర పర్వంగా అమ్మవారి రథోత్సవం (గ్రామోత్సవం) గ్రామ పుర వీధుల్లో సాగింది. ముందుగా ఆలయంలోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవ మూర్తులను బయటకు తీసుకు వచ్చి వివిధ రకాల గజ పూలమాలలతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించిన రథంపై అమ్మవారిని, స్వామివారిని వుంచారు. అనంతరం శాలివాహనులు, రజకులు వివిధ క్రతువులు నిర్వహించారు. తదుపరి గ్రామ రైతులు ఎడ్ల జత రథానికి కట్టి ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు రథోత్సవం ప్రారంభించి ముందుకు కొనసాగించారు. కోలాటం, తదితర కళలను విజయవాడ కళాకారులు ప్రదర్శించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, యాత్రికులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

గరికపాడులో రైతులకు శిక్షణ



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్ర కేంద్రం గరికపాడులో రెండో రోజు మంగళవారం ప్రకతి, సహజ వ్యవసాయం ఆరు రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నెలలో దొరికే వ్యర్థాలను ఉపయోగించి కంపోస్ట్ తయారీ విధానం, వానపాముల ఎరువు తయారీ విధానం గురించి హాజరైన రైతులకు వివరించారు. కార్యక్రమంలో ముందుగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్.కృష్ణంరాజు మాట్లాడుతూ మారుతున్న కాలంలో పురుగుల, రోగాలకు వాడుతున్న వాటిని విచక్షణారహితంగా వాడితే కలిగే దుష్ఫలితాలను గురించి వివరించారు. ఆ తరువాత డాక్టర్ పి.ఎన్ శివప్రసాద్ (సేద్య విభాగ శాస్త్రవేత్త) నేలలో జరిగే జీవ రసాయన చర్యలు గురించి వివరించారు. పంటల్లో మిగిలిన వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ కార్బనం పెంపొందించుటకు వివిధ పద్ధతులను వివరించారు. మట్టి నమూనా సేకరణ గురించి పద్ధతి ప్రదర్శన రూపంలో హాజరైన రైతులకు వివరించారు. కంది, ప్రతి, కట్టెను ముక్కలు చేసే యంత్రం ఉపయోగించి నెలలో కలిపే పద్ధతిని రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తే ఘన విజయం


మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైసిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని గంద్రాయి గ్రామంలో కనపర్తి శేషగిరి రావు స్వగహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్యతో కలిసి ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత పార్టీలకతీతంగా గ్రామంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం బూత్ కమిటీ సభ్యులపై ఉందని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. చంద్రబాబు అబద్ధపు హామీలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. షేర్ మహమ్మద్ పేట నుండి గంద్రాయి వరకు రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో డబల్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి పల్నాడు జిల్లా అమరావతి మండలం నరుకుల్లపాడు గ్రామానికి చెందిన ఉమ్మినేని ఉమామహేశ్వరరావు చిలకమ్మ దంపతులు మంగళవారం ఆలయ అధికారులకు రూ.20,100 లు విరాళం అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదం అందజేశారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వాకదాని లక్ష్మీ నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన అసోసియేష్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యక్షులుగా ఎ.జీవన్ బాబు, ప్రధానకార్యదర్శిగా గౌసుద్దీన్, కోశాధికారిగా దూపుకుంట్ల జ్వాలా నరసింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

30న విశ్రాంత ఉద్యోగుల యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల మండల యూనిట్ ఎన్నికలు ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు విశ్రాంత ఉద్యోగుల హోంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఎండి.కమురుద్దీన్ మంగళవారం విలేకరులు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులందరూ పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 18 కుటుంబాలు ప్రతిపక్ష టిడిపిని వీడి వైసిపిలోకి యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో గుంజా వెంకటేష్, గుంజా పవన్, జితేంద్ర, తదితరులతో పాటు 11 కుటుంబాలు ఉన్నారు.

అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టిన రోజు సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాలుగు వంతెనల సెంటర్ ఆంధ్ర పబ్లిక్ స్కూల్‌లో కార్యక్రమం నిర్వహించారు.

దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిష నర్ ఎస్.సత్య నారాయణ మంగళ వారం ఆలయానికి విచ్చేయగా ఆలయ ఇఇ కోటేశ్వరరావు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. లయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఇఇ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంలు అందజేశారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి: రాష్ట్రం బాగుపడాలంటే టిడిపితో మాత్రమే సాధ్యమని పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా అన్నారు. పెదపారుపూడి మండలం చిన్నపారుపూడి గ్రామంలో 50 కుటుంబాలకు చెందిన వారు మంగళవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అందరికీ టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వర్ల మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో చలసాని రమేష్, మునిముక్కు రాంబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, వెంకటనారాయణ, మలిసెని వెంకటేశ్వరరావు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

వైసిపి గెలుపును ఆపలేరు : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ: రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు సాధించి తిరిగి మరలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జోస్యం చెప్పారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు చేసినా తమ గెలుపును అడ్డుకోలేరన్నారు. ఈ సమావేశంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కుక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలుకుర్తి రమేష్, సింహాద్రి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-పెదన: వడ్డించేవాడు మనవాడైతే పంక్తిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు అన్నచందంగా రెవిన్యూ అధికారుల పనితీరు తయారైంది. అధికారులు, సిబ్బంది మామూళ్లకు లోబడటమే ఇందుకు నిదర్శనంగా తెలుస్తోంది. సాక్షాత్తు తాసిల్దార్ కార్యాలయానికి కోత వేటు దూరంలోనే ఈ అక్రమణలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం రెవిన్యూ శాఖ పని తీరుకు అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని 214 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గుడివాడ నుంచి బంటుమిల్లి వెళ్ళు బైపాస్ రోడ్డులో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. రెండు జెసిబిలు, ఆరు ట్రాక్టర్లతో రేయింబవుళ్ల ఈ తవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. అలాగే మండల పరిధిలోని కొంకెపూడి శివారు కట్లపల్లిలో సాక్షాత్తు గుండెరు డ్రైన్ కిఆనుకుని ఉన్న కాలువ గట్టనే నిర్వీర్యం చేస్తున్నారు. వీటిపై పర్యవేక్షించాల్సిన సంబంధిత రెవెన్యూ సిబ్బంది, అధికారులు నోరు మెదపడం లేదు. అంతేకాకుండా జింజేరు, గౌడ్ పాలెం మధ్యలో అన్న ఓ బడా బాబుకు చెందిన వ్యవసాయ భూములు ఏకంగా రెండున్నర ఎకరాల చెరువులు చెరువునే జెసిబి నాలుగు ట్రాక్టర్లతో తవ్విస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు సంబంధిత రెవిన్యూ సిబ్బంది మండల అధికారులతో



అక్రమంగా తవ్వుతున్న చెరువు



కొంకెపూడి శివారు కట్లపల్లిలో తవ్వేసిన గుండెరు డ్రైన్ గట్టు

చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. అయితే వీటన్నిటిని పర్యవేక్షించి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకుండుపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కాకర్లమూడి, కాకర్లమూడి పాలెం గ్రామాల్లో పదుల సంఖ్యలోని ఎకరాల్లో జెసిబి లతో మట్టిని తరలిస్తున్న వీటిపై కన్నీటి చూడపోవడం శోచనీయం.

ప్రస్తుతం రెవెన్యూ అధికారి, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారు. ఇదే అదునుగా భావించి కొందరు బడబాబులు ఆయా ప్రాంతాల్లోని బసుక మట్టిని తరలించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ఇదంతా చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు తాము ఎన్నికల విధుల్లో ఉన్నామన్న సాకుతో కాలాన్ని వెలదీస్తున్నారు. అసలు వీటి తవ్వకాలకు రెవెన్యూ సిబ్బంది అధికారులే వీటిని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, నాయకులు కు చెందిన ట్రాక్టర్లు, జెసిబిలు, టిప్పర్లను అదుపులోకి తీసుకుని వారానికి రెండేసి కేసులు నమోదు చేస్తున్నట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి పెడన మండలంలోని జరుగుతున్న అవినీతి పై విచారణ చేపడతారో, లేక నాయకుల ఆమ్యమ్యాలకు నిమ్మకుండి పోతారో అన్నది వేసి చూడాల్సిందే.

అన్నదానం

ప్రజాశక్తి-పమిడిముక్కల: ప్రజా సమస్యల పరిష్కరిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు పమిడిముక్కల జడ్పిటిసి ఏను వెంకటరమణ కుమారి అమలు చేస్తున్నారని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలా జ్ఞానమని అన్నారు. మంగళవారం మండలంలోని తాడంకి గ్రామంలో శ్రీ భూ సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మస్తానరావు, జొన్న వెంకటేశ్వరరావు, కోడిపోయిన కోటేశ్వరావు, కంబపు రాంబాబు, మేరుగ లక్ష్మి, కాసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనసైనికులు సంయమనం పాటించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ప్రకటన వచ్చేవరకు నియోజకవర్గ జనసైనికులు ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన అవనిగడ్డలో మీడియాతో మాట్లాడుతూ రెండు రోజులుగా టిడిపి శ్రేణులు రాజీనామాలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు సంయమనముతో ఉండాలన్నారు. టిడిపి తరపున మండలి బుద్ధ ప్రసాదు టికెట్ రాకపోవడం కనీసం టిడిపి అధిష్టానం నుంచి బుద్ధ ప్రసాద్‌ను ఆహ్వానించకపోవడం ఆయనతో చర్చలు కూడా చేయకపోవడంతో టీడీపీ శ్రేణులు ఆవేదనలో ఉన్నారన్నారు. సీనియర్ నాయకులు బుద్ధ ప్రసాదుకు టికెట్ వస్తుందని ఆశించిన టిడిపి అధిష్టానం టికెట్లు ఇవ్వలేదని ఆవేదన మినహా మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి విషయంలో వేరే అభిప్రాయంతో లేరని శేషుబాబు అన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM 1st ADDL DIST AND SESSIONS JUDGE AT SURYAPET

OP NO: 88 of 2019

BETWEEN:

కొండాపురం బుగ్గారెడ్డి .....పిటీషనరు

మరియు

1.గోడి అనిల్ కుమార్

2.ద జనరల్ మేనేజర్ APSRTC హైదరాబాద్ .....రెస్పాండెంట్స్

టుR1,

గోడి అనిల్ కుమార్ S/o: జయనందమ్ వృత్తి: APSRTC డ్రైవర్. విజయవాడ్ డిపో R/o బేతవోలు గ్రామము, గుడివాడి మం॥ కృష్ణా జిల్లా

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455, ఆంధ్రప్రదేశ్ యం.వి యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని 1వ వారికి కోర్టుద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పై కేసు మీ హాజరు నిమితం **తేది: 29-04-2024 న కలదు.** కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10:30 గం॥లకు హాజరుకాగలరు. లేనిచో పైకేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పుబడును.

//కోర్టువారి అనుమతితో//

గాదె వెంకటరెడ్డి,
M.A.,L.L.B,
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 99083559615

టిడిపి నేతల మూకుమ్మడి రాజీనామా



ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం సీటును బుద్ధప్రసాద్‌కు కేటాయించనందుకు నిరసనగా టిడిపి నాయకులు మూకుమ్మడి రాజీనామా చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు రాజీనామా నిర్ణయం తీసుకొని రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీకి తాము వ్యతిరేకం కాదని పొత్తు ధర్మం తప్పక పాటిస్తామన్నారు. కాకపోతే మరొక మారు అవనిగడ్డ సీటు ప్రకటనపై పార్టీ అధిష్టానాలు ఆలోచన చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అవనిగడ్డలో గెలిచే అభ్యర్థికే టికెట్ ప్రకటించాలని కోరారు. ఓటమిలో ప్రకటించే సీటుని గెలుపు ప్రాతిపదికన ఆలోచించి ఇరుపార్టీల అధ్యక్షులు మరొక మారు సర్వే చేయించి అవనిగడ్డ సీటును ప్రకటించాలని కోరారు. అధికార పార్టీ అసమర్ధత వల్ల ప్రతిపక్ష పార్టీల పోరాటాల వల్ల మండలి బుద్ధ ప్రసాద్‌కు గెలిచే అవకాశాలు నిండుగా ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో ఇరు పార్టీలు వేరువేరుగా పోటీ చేయడం వల్ల ఇక్కడ పార్టీకి నష్టం జరిగిందని ఆ నష్టాన్ని భర్తీ చేసుకొని ముందుకు వెళ్లే సమయంలో సరైన అభ్యర్థిని ప్రకటించకపోవడం టిడిపి అభిమానులు, కార్యకర్తలను తీవ్ర ఆందోళనలకు గురి చేస్తుందన్నారు. మంచి వ్యక్తి మచ్చలేని నాయకుడు జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన మండలికి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలికి అధిష్టానం నుండి ఇప్పటివరకు కనీసం సమాచారం రాకపోవడంపై టిడిపి శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు. దీనితో మనస్థాపానికి గురైన మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, అశ్వరావు పాలెం గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, మాజీ జడ్పిటిసి మాదివాడ లక్ష్మి తులసి, పట్టణ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, విశ్వనాథపల్లి పాప, సనక అన్నపూర్ణమ్మ, మట్ట నారాయణమ్మ, మాజీ ఉపసర్పంచ్ ఘంటసాల కన్యయ్య, అడపా శ్రీనివాసరావు తదితరులు తమ పదవులకు రాజీనామా చేసి ఆ రాజీనామాలను మంగళగిరి పార్టీ కార్యాలయానికి పంపించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన నరిశెట్టి జేవియర్ గారి భార్య నరిశెట్టి రజని, నాగిరెడ్డిపల్లి, వినుకొండ మండలం, గుంటూరు వారి నుండి సంజాయిషీ పొందిన మీదుట యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు అయిన నరిశెట్టి రజనిగారి తాలుకు ఆస్తి, నర్సరావుపేట సబ్ రిజిష్టరు కార్యాలయంలో ది.10-10-2018 తారీఖున రిజిష్టరు కాబడిన డాక్యూమెంట్ నెం. 15875/2018. ది.05-03-2024వ తేదిన ఉదయం గం॥ 11-00ల సమయంలో విజయవాడ పటమటలో గల జిల్లా రిజిష్టరు కార్యాలయం వద్ద సదరు డాక్యూమెంట్ ను హోండాయాక్టివా బండిలో పెట్టి వెళ్ళగా సదరు పై డాక్యూమెంట్ పోయినది. సదరు పై డాక్యూమెంట్ ఎవరికైన దోరికిన యెడల క్రింది అడ్రసుకు తిరిగి ఇవ్వవలసినదిగా కోరడమైనది. సదరు పై డాక్యూమెంట్ ఎవరైన దుర్దేశపూర్వకంగా దుర్వినియోగపరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును మరియు వారు చేయు క్లయిమ్లు చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
పసుమర్తి లక్ష్మీ ప్రభాకర్,
ఆకుల సంధ్య,
న్యాయవాదులు,
కృష్ణలంక, విజయవాడ-520013,
సెల్ నెం.9440138181, 9441138181

ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు



ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిపేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 267 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలన్నిటిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ సిబ్బంది అందరికీ ట్రైనింగ్ క్లాసులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు రెండు లక్షల పదకొండు వేల 108 మంది నమోదైనట్లు చెప్పారు. అందులో పురుషులు 1,04,037, స్త్రీలు1,07,053 థర్డ్ జెండర్ 18 మందిని గుర్తించినట్లు తెలిపారు. వికలాంగ ఓటర్లు 4479 మంది కాగా 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 1471 మందిని గుర్తిం చి వారికి ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలు 53 ఉన్నాయని 140 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను కూడా అందుబాటులో ఉంచామన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వెంటనే సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు డిఎస్‌పి మురళీధర్ మాట్లాడుతూ ఎన్నికల నిమిత్తం అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో 1250 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రెండు చెక్పోస్టులను ఏర్పాటు చేశామని ఈ రెండు చెక్పోస్టుల ద్వారా ఇప్పటివరకు 35 లక్షల రూపాయల నగదు, 165 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 9 మంది గన్ లైసెన్స్ దారులను గుర్తించి వారి వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె నాగమల్లేశ్వరరావు, సిఐ త్రినాథ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము భూషణగుళ్ళ,

ఆర్.ఓ.సి.నెం: /2024 **తేది:27.03.2024.**

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, భూషణగుళ్ళ గ్రామ పంచాయితీలో కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ నుదహరించిన పనులు ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు పనిచేయుటకు గాను ది:27.03.2024 వ తేది బుధవారము మధ్యాహ్నం గం.,1.00లకు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.,2.00లకు హాజరైన టెండర్ దారుల సమక్షములో సిల్డు టెండర్లు తెరవబడును. టెండర్ ధరావత్తు లేదా హామిపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్య నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోనవచ్చును.

వ.నెం	పని పేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామిపత్రము
1	రక్షిత మంచినీటి సరపరా పథకము నిర్వహణకు -- 1 (ఒక వ్యక్తి సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు.	రూ.1000/-లు లేదా హామిపత్రము
2	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు	రూ.1000/-లు లేదా హామిపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు,తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం., శ్రీ కనపర్తి వెంకట మాధవరావు ,
ప్రత్యేక అధికారి ,
గ్రామ పంచాయితీ, భూషణగుళ్ళ.

// సం.//శ్రీ D CH శ్రీనివాసరావు,
పంచాయితీకార్యదర్శి,
గ్రామ పంచాయితీ,భూషణగుళ్ళ.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలోని పేదలు, వ్యాపారులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు ఇలా సకలజనుల సంక్షేమమే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సమాన ప్రాధాన్యత ఇస్తూ ఐదేళ్ల పాలన సాగించారని తెలిపారు. తన సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి ఆసిఫ్ మంగళవారం గొల్లపూడి మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ మార్కెట్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వ్యాపారి, ముఠా కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు పరుచూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కార్యదర్శి కాసుల వెంకట నారాయణ, కోశాధికారి నంబూరు సాంబశివరావు, సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆసిఫ్ విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఐదేళ్ల వైసిపి పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని, ఏ గడపకు వెళ్లినా ప్రజలు సంతోషంగా



స్వాగతం పలికి ఆదరిస్తున్నారని అన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జనబలం కలిగిన ఒక్క జగన్‌ను ఎదుర్కొనేందుకు టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు రావడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మరుపిళ్ల రాజేష్, నరేంద్ర, చలపతిరావు, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, విశ్వబ్రామణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, వైసిపి నాయకులు, బచ్చు రమేష్ రాజు రమేష్ సుభాని ఖాన్. జిఎంసి అల్తాఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ల తనిఖీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనరల్ ఎలక్షన్స్-2024 సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ కిరణ్మయి, విజయవాడ వెస్ట్ డివిజన్ ఎ.సి.పి పి.మురళి కష్ణ రెడ్డి, టు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.గణేష్ టు టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.రాజానరేంద్ర, ఇతర సంబంధిత ఎలక్షన్ అధికారులు అందరు మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలోని టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని సమస్యాత్మక (క్రిటికల్) పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. ఎటువంటి అవరోధాలు జరగ కుండా ముందస్తు జాగ్రత్తలు సిబ్బందికి తెలిపి, తగు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు టు టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.గణేష్ తెలిపారు.

దుర్గగుడి అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవ స్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంగళవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎన్.రామరావు పరిశీలించారు.



ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. ఇందులో భాగంగా అన్నదాన భవనం, ప్రసాదం పోటు, ఎలెవేటెడ్ క్యూ కాంప్లెక్స్, కనకదుర్గ నగర్ పార్కింగ్ ప్రదేశం, యాగశాల మెటీరియల్ షిఫ్టింగ్, శివాలయం క్రింద ఉన్న ఖాళీ ప్రదేశం, కనకదుర్గ నగర్ నుండి మహామండపం వరకు రోడ్ డెవలప్మెంట్ తదితర పనులను పరిశీలించి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ, ఇంజినీరింగ్ సిబ్బందితో సదరు పనుల గురించి చర్చించి, సదరు పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కార్యనిర్వాహణాధికారి తెలిపారు. వేసవి సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం తదితరాలను ఇఒ పరిశీలించి, పలువురు యాత్రికులతో మాట్లాడి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాత్రికులు వారి సంతృప్తిని వ్యక్తపరిచారు.

గిరిజన పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలను మంగళవారం విజయవాడ సబ్ కలెక్టర్ బి.భవాని శంకర్ సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ



ఉపాధ్యాయులతో మాట్లడుతున్న సబ్ కలెక్టర్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్‌సి సెల్ నేతగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - నందిగామ : కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నందిగామకు చెందిన కనకపూడి వెంకటేశ్వరరావును నియమిస్తూ ఎపి స్టేట్ ఎస్‌సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ సాకే శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కనకపూడి వెంకటేశ్వరరావు ఎపి స్టేట్ సెక్రటరీగా నియమాకపత్రాలను చైర్మన్ సాకే శంకర్రావు



అధికారికంగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన నియమానికి కృషి చేసిన ఎన్టీఆర్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ బొర్రా కిరణ్, నందిగామ నియోజకవర్గం అధికార ప్రతినిధి పాలేటి సతీష్, పెసరమెల్లి శ్యాం బాబు, టౌన్ ప్రెసిడెంట్ గోపు నరేంద్ర, కామా శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ హరీఫ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పెద్దలకు తెలిపారు.

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : త్వరలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా, ప్రజలకు ఎన్నికల నియామవళిపై అవగాహన కల్పించడం కోసం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం అయిన పి.నైనవరం గ్రామంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్ అయిన టి.గణేష్ మంగళవారం అవగాహన



సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు గల సందేహాలను నివత్తి చేశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నిత్యజీవితంలో అనేక కార్యకలాపాల నిర్వహణకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్) వినియోగం అవసరం ఉంటోందని సమన విద్యాసంస్థల అధినేత్రి సమాన మూసవి పేర్కొన్నారు. మంగళవారం బెంజిసర్కిల్‌లోని సమన విద్యాసంస్థల ప్రాంగణంలో ఫాషన్ డిజైనింగ్‌లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కోర్సును అమె ప్రారంభించారు. కృత్రిమ మేధస్సును ఫ్యాషన్ విద్యార్థులు కూడా తమ విద్యతో పాటు చేర్చి చదవడం వల్ల అనేక అద్భుతాలు ఆవిష్కరించబతాయన్నారు. ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్)ను వినియోగించుకుని వడి వడి అడుగులు వేస్తున్నప్పుడు తాము ఫాషన్ డిజైనింగ్‌లో రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టామన్నారు. తక్షణ ఉపాధి ఉద్యోగ అవకాశాలున్న ఫాషన్ రంగానికి కృత్రిమ మేధస్సు తోడైతే రాబొయే రోజుల్లో ఫాషన్ రంగ సేవలు అతితక్కువకాలంలోనే వినియోగదారులకు అందుతాయన్నారు. సమన



కత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్) పొస్టర్నును ఆవిష్కరిస్తున్న సమన ప్రతినిధులు

విద్యాసంస్థలు మారుతున్న కాలానికి అణుగుణంగా విద్యార్థులను అప్డేట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన విద్యాసంస్థల డైరెక్టరు అల్తఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లలో దొంగనోట్లు హల్‌చల్

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగ నోట్లు హల్ చల్ చేస్తున్నాయని పలువురు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉత్సవాల్లో పలు రకాల వ్యాపారులు చేసుకునే వ్యాపారస్తులకు దొంగ నోట్లు వచ్చాయి. 100, 200 రూపాయలు దొంగ నోట్లను మార్చేందుకు కొందరు తిరునాళ్ళను వేదికగా చేసుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వ్యాపారస్తులు రద్దీ సమయంలో వ్యాపారం మీదనే ఎక్కువగా దృష్టి పెడతారు. పగలు కంటే రాత్రి సమయంలోనే అన్ని వర్గాల ప్రజలు తిరునాళ్ళకు అధికంగా వస్తుండటంతో రాత్రి సమయంలో వ్యాపారులు బాగా కొనసాగుతాయి. ఆలయానికి అన్ని వైపులా చిన్న చిన్న దుకాణాలు, ప్రధాన రహదారికిరువైపులా దుకాణాలు తాత్కాలికంగా వ్యాపారస్తులు ఏర్పాటు చేసుకుంటారు. ఇప్పటికే చాలా నోట్లు తిరునాళ్ళు లో వ్యాపారస్తుల వద్దకు చేరుకున్నాయి. ఏమి చేసేది లేక ఆందోళన చెందుతున్నారు. పోలీస్ అధికారులు రాత్రి సమయంలో ఆలయం వద్ద రద్దీ



అధికంగా ఉండే ప్రాంతాల్లో ఐడి పార్టీలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

పశ్చిమ సీటు పోతినకు ఇవ్వాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సీటును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోతిన వెంకట మహేష్‌కి కేటాయించాలని కోరుతూ జనసేన పార్టీ విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్, ఆకారపు విజయ్‌కుమారి, బీసీ నాయకులు బుద్ధ దివాకర్ మంగళవారం విలేకరుల సమావేశం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 12 రోజుల నుంచి పశ్చిమ నియోజకవర్గ సీటు కేటాయించాలని అనేక నిరసన కార్యక్రమాలు చేశామని, దీనికి గల కారణం పోతిన మహేష్ పక్కా లోకల్ నియోజకవర్గంలో ప్రతి ప్రాంతం తెలిసిన వ్యక్తి పోతిన మహేష్ అన్నారు. నియోజకవర్గ సరిహద్దులు కూడా తెలియని, గెలుస్తారో ఓడిపోతారో తెలియని నాయకులు తమకు వద్దని స్థానికుడైన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

మహేష్‌కి సీటు కేటాయించాలని 12 రోజుల నుండి తమ నిరసనలు తెలియజేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో సోమీ గోవింద్, సిగ్నం శెట్టి రాము, అడ్డూరి తమ్మారావు, షేక్ షర్మిల, తమ్మిన రఘు, మొబీనా, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సు లేకపోతే కఠిన చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో లైసెన్సులు లేకుండా, లైసెన్సు పొందుటకు తగిన వయసు లేకుండా వాహనాలు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వత్సవాయి ఎస్సై అభిమన్య తెలిపారు. మండల కేంద్రమైన వత్సవాయిలో కొన్ని వాహనాలను ఆపి వారిచే ఇకపై లైసెన్స్ లేకుండా వాహనాలు నడపము అంటూ ప్రతిజ్ఞ చేయించి వారి తల్లిదండ్రులకి అవగాహన కల్పించారు. లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాన్ని నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బండి ఎవరి పేరు మీద రిజిస్ట్రేషన్ అయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఎదురవుతుందని సున్నితంగా మందలించారు. సుమారు 40 మంది యువత లైసెన్స్ పత్రాలు లేకుండా వాహనాలను గుర్తించామని ఎస్ఐ తెలిపారు.

ప్రపంచ క్షయ దినోత్సవంపై ర్యాలీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కొత్తపేట వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లోని రోటరాక్ట్ క్లబ్, సైన్స్ అండ్ హ్యుమానిటీస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం కళాశాల పరిసర ప్రాంతాల్లో ప్రపంచ క్షయ (టిబి) దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ వంతు బాధ్యతగా 'అవును! మేము క్షయ వ్యాధి (టీబీ)ని అంతం చేయగలం' అనే నినాదంతో కళాశాల పరిసర ప్రాంత వీధుల్లో క్షయ వ్యాధికి గల కారణాలను, రకాలను వాటి లక్షణాలను, చికిత్స, నివారణ చర్యలను గూర్చిన వివిధ ప్లకార్డులను ప్రదర్శిస్తూ, బహిరంగ ర్యాలీ ద్వారా అక్కడ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటుగా రోటరాక్ట్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నరేష్, సైన్స్ అండ్ కమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎ.రమాదేవి, ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఒ శ్రీకాంత్ రెడ్డి, కోఆర్డినేటర్ బి.నవీన్‌కుమార్, రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ కె.సాకేత్, సెక్రటరీ ఉమామహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ ఆశ్రిత్, సార్జంట్ మనోజ్, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, రోటరాక్ట్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా వేసవి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, పశుసంవర్ధక, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి, జిల్లాలో వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించి, వేసవి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 266 తాగునీటి చెరువులు ఉన్నాయన్నారు. తీర ప్రాంతంలోని కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, నాగాయలంక కోడూరు మండలాల్లో తాగునీటికి సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన హ్యాబిటేషన్స్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ఉన్నతాధికారులతో



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

మాట్లాడామని, ఏప్రిల్ మొదటి వారంలో కాలువలకు నీరు వదులుతారని, తాగునీటి చెరువులన్నీ నింపుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల ద్వారా నీరు వదిలినప్పుడు కాలువ శివారు ప్రాంతాలకు చేరేలా ప్రాధాన్యతనిస్తూ తగిన నీటి ప్రవాహ సామర్ధ్యంతో నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తాగునీరు కలుషితమై తాగటానికి పనికిరాని పరిస్థితులు ఏర్పడకుండా తాగునీటి పథకాల ఫిల్టర్ బెడ్స్, పనిచేయని మోటార్లు, చేతిపంపులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పశువులకు కూడా తాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనధికార విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని, తాగునీటి చౌర్యం నివారించాలన్నారు. ఇందుకోసం కాలువలు వదిలినప్పుడు కాలువలపై గస్తి బందాలను పోలీస్ రెవెన్యూ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత శాఖల సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖరావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, జడ్పీ సీఈవో ఇన్చార్జ్ ఆనంద్కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.పద్మావతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి-మోపిదేవి: గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల



నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీవాణి ని ఆలయ డిప్యూటీ కమీషనర్ కార్యనిర్వాహన అధికారి నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

160 ఫిర్యాదుల పరిష్కారం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఎన్నికల ఉల్లంఘనలపై జిల్లాలో ఇప్పటివరకు సి-విజిల్ ద్వారా 160 ఫిర్యాదులు పరిష్కరించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు సి-విజిల్ ద్వారా 160 ఫిర్యాదులు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన వాటిలో ఎక్కువగా పార్టీ నాయకుల ఫోటోలు, పేర్లతో ఉన్న బ్యానర్లు మూసి ఉంచాలని, ఫౌండేషన్ స్టోన్ల మీద రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు మూసి ఉంచాలని, గ్రామ పంచాయతీలలో పార్టీల రంగులు కలిగి ఉన్న సిమెంట్ బెంచ్ లపై రంగులు తొలగించాలని, తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు పార్టీ రంగులు కలిగి ఉన్నట్లు రెండు మూడు ఫిర్యాదులు వచ్చాయని, ప్రజా పంపిణీ వ్యవస్థలోని ఎండియు వాహనాలపై రాజకీయ నాయకుల ఫోటోలు మూసివేయాలని ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇవి కాక ప్రభుత్వ వెబ్సైట్లో, ప్రభుత్వ యాప్ లలో సీఎం, మంత్రుల ఫోటోలు కనబడుతున్నాయంటూ 51 ఫిర్యాదులు రాగా, ఆవి రాష్ట్రస్థాయిలో పరిష్కరించ కలిగేవి, కనుక వాటిని పైస్థాయికి ఫార్వర్డ్ చేసి ముగించినట్లు తెలిపారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలంలోని గురుజేపల్లి, షాబ్దుల్లా పాలెం గ్రామాల్లో పెడన నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సతీమణి కాగిత శిరీష ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక



ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపికి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపి నాగబాబు, ఎన్ఎ బేగ్, మాజి ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జంగం శ్రీనివాసరావు, దోనే మరియదాసు, శయన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి గ్రైండర్ బహూకరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): మచిలీపట్నం స్నేహలయ వృద్ధాశ్రమానికి ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, వెట్ గ్రైండర్ బహుకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఈ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐసీఇయు ప్రధాన కార్యదర్శి జి.కిషోర్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా.జి.సుధాకర్బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ వద్ధాశ్రమానికి భవిష్యత్తు లో మరింత సహకారాన్ని అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సుధాకర్, టి.చంద్రపాల్, కె.రాజశేఖర్, వై.స్వామినాథ్, కె.రమణ కుమారి తదితరులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.





200 మందికి అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

హనుమాన్ జంక్షన్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం 200 మంది యాత్రికులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజాము నుండి యాత్రికులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అప్పనవీడుకు చెందిన మట్టా శ్రీను మేనల్లుడు మేక రవీంద్ర, రాధా దంపతులు (కెనడా) అన్న ప్రసాద వితరణకు సహకరించారు. దాత మట్టా శ్రీనును ఈవో కూచిపూడి శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నేర్సు భూషణం తదితరులు పాల్గొన్నారు.

నేడు బిళ్లనపల్లికి భువనేశ్వరి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి బుధవారం పర్యటించనున్నారు. స్కిల్ డవలప్మెంట్ కేసులో చంద్రబాబునాయుడు అరెస్టుతో తీవ్ర మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఈ సందర్భంగా పరామర్శించనున్నారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం ఐదు గంటలకు నారా భువనేశ్వరి బిళ్లనపల్లి గ్రామానికి రానున్నారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదురువాడ కిరణ్, ఎదురువాడ బసవరావు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు.



కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు: ఈడుపుగల్లు గ్రామంలో సురక్ష కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని డాక్టర్ చంద్రిక తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటికి సంబంధించి వైద్యం ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు మందులు ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత, డాక్టర్ రాజా, డాక్టర్ రాజేష్ కుమార్, ఎంపిహెచ్ఈఓ కృష్ణారావు, శ్రీనివాసరావు, ఏఎన్ఎం అనిత పాల్గొన్నారు.

కుదరవల్లి చెక్పోస్ట్ వద్ద తనిఖీలు


ప్రజాశక్తి-గుడివాడ (నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామం చెక్పోస్ట్ వద్ద మంగళవారం నందివాడ ఎస్ఐ చంటిబాబు ఎస్ఎస్టి టీమ్ వారితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. పెదపాడు వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా భీమవరం జిల్లా పెంటపాడు మండలం ముదునూరు గ్రామానికి చెందిన ఉప్పాడ ఉమా కల్యాణి, భర్త జగన్ మోహన్ రావు వద్ద రూ.2.50 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును కుమార్తె వివాహం కోసం బ్యాంకు తీసుకొస్తున్నామని పత్రాలు చూపించడంతో నగదును తిరిగి ఇచ్చేశారు. ఈ సందర్భముగా నందివాడ ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ ఎన్నికల నిమిత్తం రూ.50 వేలకు మించి డబ్బులను



ఉంచుకుని ప్రయాణం చేయరాదని, అంతకు మించి డబ్బులు ఉన్నప్పుడు అన్నీ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

దుమ్ము లేకుండా చూడాలని వినతి

ప్రజాశక్తి-తోటవల్లూరు: గ్రామంలో కరకట్ట నుండి ఉయ్యూరు వెళ్లే రహదారి మరియు మెయిన్ సెంటర్ దుమ్ము ధూళితో నిండిపోతుంది.



పెద్ద వాహనాలు వెళ్లటం వల్ల దుమ్ముతో గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సేలం ప్రకాశరావు ఆధ్వర్యంలో ఎంపీడీవోకు మంగళవారం వినతిపత్రం అందించారు. అలాగే కృష్ణానది పెద్ద కట్ట నందు ఇరువైపులా ముళ్లకంపలె పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్చకులపై దాడికి ఖండన

ప్రజాశక్తి-గన్నవరం: కాకినాడ శివాలయంలో అర్చకులు సాయి, పి. వెంకటసత్యసాయి, మద్దిరాల విజయకుమార్ లపై దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గన్నవరం అర్చకుల సంక్షేమ సంఘ నాయకులు శర్మ, బ్రాహ్మణ సంక్షేమ సంఘ నాయకులు మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇకపై ఇటువంటి హేయమైన చర్యలు జరగకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

సమైక్య కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-పెడన

మండల పరిధిలోని నందమూరు గ్రామం మహిళలు మండల సమైక్య కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. కాపు నేస్తం నగదు నేటికి జమ కాలేదని నందమూరు, చిన్న నందమూరు, జయంతి కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున కార్యాలయాన్ని చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసి చాలాకాలం అయిందని అయినా తమ అకౌంట్లో జమ కాలేదని మహిళా సమైక్య కార్యాలయం చేరుకుని ముట్టడించారు. దీంతో వెలుగు సిసి కుంచె వెంకటేశ్వరరావుకు మహిళలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని వెంకటేశ్వరరావు మండల సమైక్య అసిస్టెంట్ మేనేజర్ శ్రీదేవికి ఫోన్లో సమాచారం ఇవ్వగా త్వరలోనే కాపు నేస్తం నగదు అకౌంట్లో జమవుతుందని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన మహిళలు అక్కడి నుంచి తిరిగి వెళ్లిపోయారు.

ప్రపంచ శాంతి కోరుతూ బైక్ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న ఫాదర్ గుజ్జుల

ప్రజాశక్తి-గుడివాడ : ప్రపంచ శాంతిని కోరుతూ స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ మాత దేవాలయం (ఆర్సియం) విచారణ పరిధిలోని సుమారు 50 మంది దీక్షాపరులు గుడివాడ నుండి గన్నవరం సమీపంలోని పెద్దఆవుటపల్లిలోని దైవ సేవకుడు జోసఫ్ తంబి సమాధి వద్దకు బైక్ ర్యాలీగా వెళ్లారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్సియం దేవాలయం వద్ద విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయగురువు ఫాదర్ జాన్హరిష్లు బైకు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యారిస్ కమిటి అధ్యక్షులు ఏలేటి విలియంజోషి, ఇంటి స్వామిదాస్, రెబ్బా బాలరాజు, వీరబత్తిన జీవరత్నం, మహేష్, గంటా విన్సెంట్, ఉపదేశకులు దార సబాష్టిన్ తదితరులు పాల్గొన్నారు.

విఎంసి మొబైల్ కోర్టులో 22 కేసులపై విచారణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ సర్కిల్ 2 కార్యాలయంలో జరిగిన మొబైల్ కోర్టులో 22 కేసులపై మంగళవారం విచారణ జరిగింది. రోడ్డుపై చెత్త వేయడం, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినందుకుగాను సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 22 కేసులపై విఎంసి కోర్టు న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి విచారణ జరిపి రూ.5410. జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-2 డాక్టర్ వి రామ కోటేశ్వరావు, శానిటరీ సూపర్వైజర్-2 కెఆర్ నవకిశోర్, సానిటరీ సూపర్వైజర్ -4 మాకినేని రమేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
O.S.No.1767/2021

Between:
State Bank of india, S.M.E.C.C.C,
Represented by Chief Manager,
Suryaraopet, Vijayawada-2 ...Plaintiff
And
M/s.Lakshmi Enterprises,
Represented by its Proprietor,
Pouthukuchi Naga Swathi, Vijayawada ...Defendant

Address
D1.M/s.Lakshmi Enterprises,
Represented by its Proprietor :
Pouthukuchi Naga Swathi,
D.No.21-9-66/1, V.V.Narasaraju Road,
Madhura Nagar, Vijayawada-11

పై నెంబరు దావాలోని ప్రతివాది కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున సదరు ప్రతివాది అయిన మెసర్స్ లక్ష్మి ఎంటర్‌ప్రైజస్, దాని ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: పోతుకూచి నాగ స్వాతి ది. 24-04-2024 వ తేదిన ఉదయం గం.10-30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా:24-4-2024

ఇట్లు
V.Raja Suresh,
Advocate,
D.No.41-18-53,
Krishnalanka,
Vijayawada-13,
Cell:9346221022

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు:: విజయవాడ
ఐ.ఎ.నెం.1692/2021
ఇన్
ఓ.యస్.నెం.1614/2021

బిట్వీన్:
బొర్రా సురేష్ ...పిటీషనర్/వాది
మరియు
1.బాదాం మోహన సుబ్బారావు
2.బాదాం రాధాకృష్ణ ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
2వ రెస్పాండెంట్: బాదాం రాధాకృష్ణ,
తండ్రి బి.యస్.ఆర్.ఆంజనేయులు, హిందువు,
వయస్సు 37 సం॥లు, నివాసం: ఇంటి
నెం.3-1-292/7, బ్లాకు నెం.29, ఆర్.ఆర్.నగర్,
కబేళా సెంటర్, విజయవాడ-12.

పై నెంబరు దావా గ్రంధంలో శ్రీ కోర్టు ద్వారా 2వ ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికి అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్సిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది.02-04-2024వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

విజయవాడ,
ది.25-03-2024.

ఆకుల మధుబాబు, బి.ఏ., యల్.యల్.బి.,
అడ్వకేట్, షాపు నెం.యఫ్.యఫ్.9,
శ్రీకృష్ణ దేవరాయ మున్సిపల్ కాంప్లెక్స్.
రెహమాన్ వీధి, అరండల్‌పేట,
విజయవాడ-520002,
సెల్:9246458583.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు:: విజయవాడ
ఓ.యస్.నెం.1614/2021

బిట్వీన్:
బొర్రా సురేష్ ...వాది
మరియు
1.బాదాం మోహన సుబ్బారావు
2.బాదాం రాధాకృష్ణ ...ప్రతివాదులు
2వ ప్రతివాది: బాదాం రాధాకృష్ణ,
తండ్రి బి.యస్.ఆర్.ఆంజనేయులు, హిందువు,
వయస్సు 37 సం॥లు, నివాసం: ఇంటి
నెం.3-1-292/7, బ్లాకు నెం.29, ఆర్.ఆర్.నగర్,
కబేళా సెంటర్, విజయవాడ-12.

పై నెంబరు దావా గ్రంధంలో శ్రీ కోర్టు ద్వారా 2వ ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికి అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్సిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది.02-04-2024వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

విజయవాడ,
ది.25-03-2024.

ఆకుల మధుబాబు, బి.ఏ., యల్.యల్.బి.,
అడ్వకేట్, షాపు నెం.యఫ్.యఫ్.9,
శ్రీకృష్ణ దేవరాయ మున్సిపల్ కాంప్లెక్స్.
రెహమాన్ వీధి, అరండల్‌పేట,
విజయవాడ-520002, సెల్:9246458583.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: విజయవాడ
I A No.1034/2022 ఇన్ SOP.04/2020

Between:
ఎలిశేల మేరీ స్వప్న ..పిటిషనర్
మరియు
ఎలిశేల సునీల్ కుమార్ (డైడ్) మరియు ముగ్గురు ...ప్రపోజ్డ్ రెస్పాండెంట్ టు
2)ఎలిశేల ఇందిరా భర్త లేట్ సునీల్ కుమార్, వయస్సు 48 సం॥, రెసిడెన్సీ డోర్ నెం.4-150-1, కమ్యూనిటి హాల్ దగ్గర, చికెన్ షాపు సెంటర్ దగ్గర, వడ్డేశ్వరం (గ్రా), తాడేపల్లి (మం), గుంటూరు జిల్లా.
3)ఎలిశేల జాన్ తండ్రి లేట్ సునీల్ కుమార్, వయస్సు 26 సం॥, రెసిడెన్సీ డోర్ నెం.4-150-1, కమ్యూనిటి హాల్ దగ్గర, చికెన్ షాపు సెంటర్ దగ్గర, వడ్డేశ్వరం (గ్రా), తాడేపల్లి (మం), గుంటూరు జిల్లా.
4)ఎలిశేల వర్ష @ వెళంగిణి భర్త గణేష్, తండ్రి లేట్ సునీల్ కుమార్, రెసిడెన్సీ డోర్ నెం.4-150-1, కమ్యూనిటి హాల్ దగ్గర, చికెన్ షాపు సెంటర్ దగ్గర, వడ్డేశ్వరం (గ్రా), తాడేపల్లి (మం), గుంటూరు జిల్లా.
..ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ 2 టు 4

పై నెంబర్ కేసులో, పై నెంబర్ పిటిషన్‌లో **R2 to R4 (Proposed Respondants)** అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తు ఉండడంతో శ్రీ కోర్టు వారు ఉత్తర్వు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబర్ పిటిషన్ ది.08-04-2024 వ తేదిన వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున ఉదయం 10-30 గం॥ల సమయానికి మీరు స్వయంగా కాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టునందు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం

వాయిదా:08-04-2024

కూరపాటి అనంతబాబు,
పొలిశెట్టి శాంతారామ్,
న్యాయవాదులు, విజయవాడ
సెల్ నెం.9848458237, 9866224410.

పేరు మార్పు

నేను ఆదూరి శ్యామల W/o ఆదూరి రాజు, D/o జక్కులూరి కొండయ్య, నివాసం : డోర్ నెం. 00, గౌరవరం, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా.

నా యొక్క పూర్వపు పేరు ఆదూరి శ్యామల, ఇప్పుడు మార్పు చేసిన తర్వాత నా పేరును **జక్కులూరి శ్యామల** D/o జక్కులూరి కొండయ్యగా మార్పు చేయడం జరిగింది.

కావున నేటి నుండి నా పేరును **జక్కులూరి శ్యామల** D/o **జక్కులూరి కొండయ్య** J**AKKULURI SHYAMALA D/o JAKKULURI KONDAIAH)** గా పిలవబడును.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ IX వ అదనపు జిల్లా కోర్టు మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
G.W.O.P.No.19/2024

Between:
సామిదాల చంద్రశేఖర్ సాయినాధ్ ...పిటిషనర్
మరియు
సామిదాల పావని @ లక్ష్మీపావని ...రెస్పాండెంట్

పై నెంబరు G.W.O.P ని పిటిషనర్ తన మైనరు పిల్లలైన సామిదాల ప్రణవిక మరియు సామిదాల క్రితిక్ ల యొక్క రక్షణ బాధ్యత(Custody) కొరకు పర్మిషన్ పై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల తెలపవలసినదిగా కోరుచూ కోర్టువారు జనరల్ నోటీసు ది.30-04-2024 న వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును. ఈ ప్రకటన బహిర్గత పరుస్తూ ఈ రోజున ది.26-03-2024 ఈ బహిరంగ ప్రకటన ఇస్తున్నాము.

N.J.V.Krishna,
Advocate for Petitioner,
D.No.123-18-2587,
Swarnabharathi Nagar, 26th lane,
B-Block, New Road, Guntur,
Cell:8885332233.

గ్రామ పంచాయితీ కార్యాలయము పెదపారుపూడి,

ఆర్.ఓ.సి.నెం: /2024 **తేది:27.03.2024**

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, పెదపారుపూడి గ్రామ పంచాయితీలో కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ నుదహరించిన పనులు ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు పనిచేయుటకు గాను ది:27.03.2024 వ తేది బుధవారము ఉదయము గం.,11.00లకు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.,12.00లకు హాజరైన టెండర్ దారుల సమక్షములో సిల్డు టెండర్లు తెరవబడును. టెండర్ ధరావత్తు లేదా హామిపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్య నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోనవచ్చును.

వ.నెం	పని పేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామిపత్రము
1	రక్షిత మంచినీటి సరపరా పథకము నిర్వహణకు- 2(ఇద్దరు వ్యక్తులు సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు.	రూ.1000/-లు లేదా హామిపత్రము
2	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు.	రూ.1000/-లు లేదా హామిపత్రము
3	పారిశుధ్యం నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు	రూ.1000/-లు లేదా హామిపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం., శ్రీమతి చప్పిడి సమీరా,
సర్పంచ్,
గ్రామ పంచాయితీ, పెదపారుపూడి.

// సం.//శ్రీ D CH శ్రీనివాసరావు,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, పెదపారుపూడి.

గ్రామ పంచాయితీ కార్యాలయము గురివిందగుంట,

ఆర్.ఓ.సి.నెం: /2024 **తేది:27.03.2024.**

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, గురివిందగుంట గ్రామ పంచాయితీలో కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ నుదహరించిన పనులు ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకు పనిచేయుటకు గాను ది:27.03.2024 వ తేది బుధవారము మధ్యాహ్నం గం.,2.00లకు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్దపంచాయితీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.,3.00లకు హాజరైన టెండర్ దారుల సమక్షములో సిల్డు టెండర్లు తెరవబడును. టెండర్ ధరావత్తు లేదా హామిపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్య నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోనవచ్చును.

వ.నెం	పని పేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామిపత్రము
1	రక్షిత మంచినీటి సరపరా మరియు వీధి దీపముల పథకము నిర్వహణకు -- 1 (ఒక వ్యక్తి సేవలు)	ది:01.04.2024 నుండి ది:31.03.2025 వరకు.	రూ.1000/-లు లేదా హామిపత్రము

నోట్:1. గతములో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3.పంచాయితీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4.టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 5.సంబందిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6.సింగిల్ టెండర్లు అమోదించబడవు.

సం., శ్రీమతి దుంగా కోటేశ్వరమ్మ ,
సర్పంచ్,
గ్రామ పంచాయితీ, గురివిందగుంట

// సం.//శ్రీ D CH శ్రీనివాసరావు,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, గురివిందగుంట.

పేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ వాస్తవ్యులు మహమ్మద్ హాజీర బేగం తండ్రి సత్తార్ అలీ బేగ్, 23 సం. లు, ముస్లిం, డోర్. నెం. 14-105.యాదవ్ బజార్, నందిగామ గ్రామం, నందిగామ మండలం. ఆస్ట్రాలజీ(న్యూమలరాజీ) ప్రకారం మహమ్మద్ మునీరాగా పేరు మార్పు కోవటమైనది.

మేడూరు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, మేడూరు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2024 తేదీన ఉదయం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ గుండ్ల లక్ష్మి
గ్రామసర్పంచ్, మేడూరు

సం॥ ఐ. శివనాగమణి
పంచాయతీ కార్యదర్శి, మేడూరు

సత్యాలపాడు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, సత్యాలపాడు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2024 తేదీన ఉదయం 10-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 10-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ వెన్నపూస గోవర్ధనరెడ్డి
గ్రామసర్పంచ్, సత్యాలపాడు

సం॥ ఐ. శివనాగమణి
పంచాయతీ కార్యదర్శి, సత్యాలపాడు

చింతలనర్వ గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, సత్యాలపాడు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 27-3-2024 తేదీన ఉదయం 10-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ గద్దల కోటయ్య
గ్రామసర్పంచ్, చింతలనర్వ

సం॥ ఐ. శివనాగమణి
పంచాయతీ కార్యదర్శి, చింతలనర్వ

ఉమ్మడి దేవరపల్లి గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, ఉమ్మడిదేవరపల్లి గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 28-3-2024 తేదీన ఉదయం 10-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి మరియు వీధి దీపాలు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ తోటకూర వరప్రసాద్
గ్రామసర్పంచ్, ఉమ్మడిదేవరపల్లి

సం॥ ఐ. శివనాగమణి
పంచాయతీ కార్యదర్శి, ఉమ్మడిదేవరపల్లి

తప్పుడు ప్రచారాలు, ట్రోలింగ్‌పై చర్యలు : ఎస్‌పి



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్‌పి నయీం అస్మి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలను మరియు ట్రోలింగ్ లను తీవ్రంగా పరిగణిస్తాం అని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్పష్టం చేశారు. త్వరలో జరగబోనున్న సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు వినియోగిస్తున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఎలాంటి సమాచారాన్ని ఇతరులకు షేర్ చేస్తున్నాము అనేది గమనించి నడుచుకోవాలన్నారు. వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారు ఆ గ్రూపులలో ఏదైనా అనాలోచిత, తప్పుడు సమాచారం, బెదిరింపులకు పాల్పడేవి కనుక పోస్ట్ చేయబడితే దానికి పూర్తి బాధ్యత అడ్మినే వహించాల్సి వస్తుందన్నారు. వాట్సప్, టెలిగ్రాం ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ (ఎక్స్) మరియు యూట్యూబ్ వంటి గ్రూప్ లో ప్రతి పోస్టుకి బాధ్యత తీసుకోవాలన్నారు.సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న తప్పుడు ప్రచారాలపై ఫిర్యాదు చేయవలసిన కష్ణాజిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 9490617672 గ్రూప్ లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్పకుండా అడ్మిన్ కి తెలిసి ఉండాలన్నారు. అలాగే అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతులపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్నుంచి తొలగించాలన్నారు. ఆ వివాదస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ ఏం చర్యలూ తీసుకోకుంటే అతనిపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

రాంకీ ఫౌండేషన్ చైర్మన్ ఎంవీ రామిరెడ్డి సమాజానికి అందిస్తున్న విస్తత సామాజిక సేవలు ప్రశంసనీయమని ఎస్‌ఆర్‌వైఎస్‌పి జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు అన్నారు. జర్నలిస్ట్ చంద్ర మరణంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ పరిస్థితిని రాంకీ ఫౌండేషన్ సీఎస్‌ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు తమ రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవి రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రూ.12 వేలు ఆర్థిక సహాయాన్ని చంద్ర సతీమణి సుధ, కుమార్తె హరిణిలకు అందజేశారు.

పోతేపల్లి రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

పెడన-మచిలీపట్నం రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న ఐసి నంబర్ 37 (పోతేపల్లి గేటు) రైల్వేట్రాక్ మరమ్మతు పనుల నిమిత్తం ఈ నెల 27 ఉదయం ఏడు గంటల నుండి 29 సాయంత్రం ఏడు గంటల వరకు తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు మచిలీపట్నం సీనియర్ సెక్షన్ ఇంజనీర్ అర్.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

కనీస సౌకర్యాలు కల్పించలేని పాలకులెందుకు? : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజల కనీస అవసరాలు తీర్చలేని పాలకులకు వచ్చే ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు ఉందా అని పలువురు టిడిపి కార్పొరేట్లు ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరులత సమావేశంలో కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, చిత్త జల్లు నాగరాము, అన్నం ఆనంద్, దింట కుర్తిసుధాకర్, దేవరపల్లి అనిత మాట్లాడుతూ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని పేర్ని కుటుంబానికి వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. ప్రజలకు నీటి ఎద్దడి తీర్చలేని పాలకులు ఉన్నా ఒక్కటే లేకపోయినా ఒకటే అన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్



సమావేశంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని పలుమార్లు పాలకులను ప్రతిపక్ష నేతలుగా తాము హెచ్చరించినా పట్టించుకోలేదన్నారు.



రూ.10 వేల జరిమానా

ప్రజాశక్తి-గన్నవరం: మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇరువురికి మంగళవారం గన్నవరం మేజిస్ట్రేట్ కోర్ట్ న్యాయమూర్తి ఒకొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భముగా గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు మాట్లాడుతూ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలిపారు. ఆటో డ్రైవర్లకు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కలిగే నష్టాలను వివరించారు. కేసులు పెడితే శిక్షలు కఠినంగా ఉంటాయని తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం ఎఎంసి డైరెక్టర్ బొకినాల కిరణ్‌కుమార్‌తో పాటు మరో 50 మంది వైసీపీ కార్యకర్తలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆద్వర్యంలో మంగళవారం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్దిపాడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నెక్కలపూడి రాజమన్నార్, గ్రామ అధ్యక్షుడు బొకినాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘ నేతలు మంగళవారం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణిని కలిశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలు గురించి చర్చించారు. త్వరలో కష్ణా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దానికి సహకరించాలని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి కోరారు. విశ్వవిద్యాలయ అభివద్ధికి కలసి పనిచేయాలని సంఘం నాయకులకు విసి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల విభాగం సమన్వయకర్త డా ఎం శ్రావణి, ఇంజనీర్ బసవేశ్వర బాబు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఎండీ నురుద్దిన్ యుసఫి, చాట్ల సురేష్, పోతన ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష అభ్యర్థులకు మద్దతివ్వండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్

ప్రజాశక్తి-గన్నవరం: రానున్న ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థులకు కార్మికులు మద్దతివ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ కోరారు. గన్నవరంలోని అట్లూరు శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో సిఐటియు డివిజన్ స్థాయి విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ముజఫర్ మాట్లాడుతూ దేశంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ప్రభుత్వ సంస్థలు పూర్తిగా ప్రైవేటుపరం అవుతాయని, కార్మికుల బతుకులు రోడ్డున పడతాయని, అందుకే బిజెపి దాని మద్దతు పార్టీల ఓటమే లక్ష్యంగా కార్మికులు పని చేయాలని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ప్రభుత్వ రంగ సంస్థల్లో కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేశారని, టెలికం, విమానాశ్రయాల్లో జరుగుతున్న వ్యవహారమే దీనికి నిదర్శనమని చెప్పారు. విద్యుత్ రంగంలోనూ సంస్కరణలు తీసుకువచ్చి ఒకటికి ఏడు రెట్లు కరెంటు బిల్లులు పెరిగే పరిస్థితి తీసుకొచ్చారని పేర్కొన్నారు. మరోవైపు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి బిజెపికి అనుకూలంగా



మాట్లాడుతున్న ముజఫర్

వ్యవహరిస్తున్నాయని, ఈ పార్టీలను ఓడించాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ గ్రామాల్లో కార్మికులంతా ఇంటింటికి వెళ్లి కార్మికుల కోసం పనిచేసే ఎర్రజెండా అభ్యర్థికి ఓట్లు వేయాలని విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, బేత శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కడవకొల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి కృషి : వికాస్

ప్రజాశక్తి-చల్లపల్లి: గ్రామాల సమగ్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని అవనిగడ్డ నియోజకవర్గ వైసిపి యువ నాయకులు సింహాద్రి వికాస్‌బాబు అన్నారు. కొత్త మాజేరులో రామాలయం వద్ద గ్రామస్తులతో వికాస్‌బాబు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేగా మరోసారి మీ ముందుకు వస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇద్దరు ఈ ప్రాంతవాసులు కావడంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), అవనిగడ్డ జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఏఎంసి చైర్మన్ కేవీవీ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ అరజా శివశంకర్ పాల్గొన్నారు.



'ప్రజాదీవెన' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం కోకనారాయణపాలెం గ్రామం ఎన్నికల ప్రచారంలో భాగంగా "ప్రజా దీవెన" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము, కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ఎన్నికల కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విద్యుత్ మోటార్లు అప్పగించాలి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ పరిధిలో పోలవరం కాలువ, ఏలూరు కాలువపై సాగునీటి కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను తొలగించాల్సి రావడం ఎంతో బాధాకరమని, రైతులు వాటిని తిరిగి అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కోరారు.మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి (తెలుగుదేశం), జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మరి కొంతమంది టిడిపి నాయకులు ఇచ్చిన ఫిర్యాదుకు అనుగుణంగా ఎన్నికల సంఘం పోలవరం కాలువపై పలు గ్రామాల్లో, ఏలూరు కాలువ పై కొన్ని గ్రామాల్లో పెట్టిన విద్యుత్ మోటార్లను తక్షణమే తొలగించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. రైతుల బాగు కోసం నా సొంత నిధులతో పోలవరం కాలువపై నున్న నుంచి బొమ్మలూరు వరకు, అదేవిధంగా ఏలూరు కాలువ పై పలు గ్రామాల్లో విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మోటార్ల ద్వారా నీటిని పొలాలకు మళ్లించుకుని రైతులు పంటలు పండించుకుంటున్నారనీ, వేసవికాలంలోనూ మొక్కజొన్న, జొన్న, వరి పంటలు పండించుకుని రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారనీ తెలిపారు. అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, పార్టీ నాయకులు కావాలని, రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందకూడదనే దుష్ట ఆలోచనతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం బాధాకరం అన్నారు. దీనితో ఎన్నికల సంఘం రంగంలోకి వచ్చి విద్యుత్ మోటార్లు తొలగించాలని ఆదేశించిందన్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం వస్తుందని మళ్లీ విద్యుత్ మోటార్లను బిగించి సాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ఇంకా నిరుపేదలు 12 వేల మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వవలసి ఉన్నదన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో పట్టాలు ఇవ్వలేకపోయామనీ, అభివద్ధి పనులకు సంబంధించి గన్నవరం ఇస్లాంపేటలోని డ్రైనేజీ పనులు, వెంకట నరసింహాపురంలో సిమెంట్ రోడ్ల పనులు, మరికొన్ని గ్రామాల్లో రోడ్ల అభివద్ధి పనులు మొత్తంగా 23 కోట్ల రూపాయలతో చేపట్టాల్సి ఉన్నా ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయాయనీ వివరించారు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వడంతో పాటు, రైతులకు సాగునీటిని అందించేందుకు విద్యుత్ మోటార్లు పెట్టించే బాధ్యతను నేను తీసుకుంటా. పేదలు, రైతులు ఈ విషయాన్ని అర్థం చేసుకొని సహకరించాలని మనవి. తెలుగుదేశం నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా.. పేదలకు సేవ చేయాలనే తన కోరికను ఆపలేరన్నారు.

శామ్‌సంగ్ నుండి ఎఐ, హైపవర్ కనెక్టివిటీ సౌకర్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ నుండి ఏఐ టెక్నాలజీతో పాటు హైవపర్ కనెక్టివిటీ సౌకర్యం వినియోగదారులకు అందించేందుకు కృషి చేయనున్నట్లు సంస్థ రీజనల్ హెడ్ ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ జీకెసీ స్టోర్‌ను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ టెలివిజన్, డిజిటల్ ఉపకరణాల నుండి స్మార్ట్‌ఫోన్‌ల వరకు దాని ఉత్పత్తి వరకు అంతటా శాంసంగ్ ఉత్పత్తులను వినియోగిస్తున్నారన్నారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఎఐ టెక్నాలజీతో పాటు హైపవర్ కనెక్టివిటీ సదుపాయాం అందిస్తున్నామని దీని ద్వారా వినియోగదారులు మరింత నూతన ఆవిష్కరణలను, చేరువ కావడంతో పాటు ప్రతి ఒక్కరికీ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామన్నారు.

వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రముఖ టెలికాం ఆపరేటర్ ‘ వి ’ ప్రీ పెయిడ్ కస్టమర్ల కోసం ఐపిఎల్ సీజన్ కోసం ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ హెడ్ ఎం.ఎస్.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని వి ఆపరేటర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వి వినియోగదారుల కోసం ప్రత్యేకంగా క్రికెట్ అభిమానుల కోసమే ఈఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. ఉత్తేజకరమైన కొత్త ప్రత్యేక తగ్గింపు ఆఫర్లు, అదనపు బోనస్ డేటా ప్యాకేజీలు కూడా ఉంటాయని తెలిపారు. వి యొక్క ప్రీ పెయిడ్ కస్టమర్‌లు ఇపుడు విభిన్న ధరల శ్రేణిలో డిస్కౌంట్‌లు, డేటా ఆఫర్లను పొందవచ్చని తెలిపారు. మ్యాచ్‌లను లైవ్ స్ట్రీమింగ్ చేసినా, హైలెట్‌లను తెలుసుకోవాలన్నా లేదా తాజా స్కోర్‌లతో అప్‌డేట్ కావాలన్నా ప్రతి ఒక్కరికి సమాచారం అందించే విధంగా ఆఫర్లు ఉంటాయని అన్నారు.

1 నుండి పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. మాచవరంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో మంగళవారం ఉదయం ఉచిత శిక్షణా తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలిసెట్)కు నిపుణులైన అధ్యాపక బృందం పర్యవేక్షణలో తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తూనే విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అనేక విద్యా సంబంధ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వక ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ ఉచితంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విజయవాడ నగర నాయకులు ఎస్‌కె.జాహిద, భార్గవ, బి.మాధవ్, టి.ప్రణీత మణికంఠ, సంతోష్‌తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

క్రైమ్, కామెడీ చిత్రం భరత నాట్యం

5న విడుదల

హీరో సూర్యతేజ వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రైమ్, కామెడీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన భరతనాట్యం చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానున్నట్లు ఆ చిత్ర కథానాయకుడు సూర్య తేజ ఏలే తెలిపారు. నగరంలో భరతనాట్యం చిత్ర బృందం సందడి చేసింది. ఆ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఆ చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర కథానాయకుడు సూర్యతేజ ఏలే మాట్లాడారు. క్రైమ్, కామెడీ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం ఉంటుందన్నారు. ఏప్రిల్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. ప్రతి ఒక్కరు చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరారు. ఈ చిత్రానికి తానే కథను రాశానని, రాసే సమయంలో ఈ చిత్రంలో హీరోగా నటిస్తానని అనుకోలేదని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హీరోగా నటించాల్సి వచ్చిందన్నారు. సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుడిని ఉత్కంఠ పరిచేలా ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రొడ్యూసర్ పాయల్ సరఫ్ మాట్లాడుతూ ప్రొడ్యూసర్‌గా ఇది తనకు తొలి చిత్రం అని, అమ్మవారి ఆశీర్వచనాలతో ఈ చిత్రం ప్రమోషన్స్ విజయవాడ నుంచి ప్రారంభించామని చెప్పారు. చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడకు వచ్చామని, రాజమండ్రి, కాకినాడ, వైజాగ్ వెళ్తున్నామని తెలిపారు. పి.ఆర్ బ్యానర్స్‌పైన ఈ చిత్రం విడుదల కానుందన్నారు. తదనంతరం డైరెక్టర్ కెవిఆర్ మహేంద్ర మాట్లాడుతూ తన తొలి చిత్రం దొరసాని పెద్ద హిట్ అయిందన్నారు. ఆనంద్ దేవరకొండతో తొలి చిత్రం తీశానని, రెండో చిత్రం కూడా నూతన నటీనటులతో తీశానని చెప్పారు. భరతనాట్యం అనే టైటిల్ మూవీకి రిలేటెడ్‌గా ఉండబోతుందన్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటులు అజయ్ గోష్, కమెడియన్ హర్ష, హర్షవర్ధన్ నటించారని తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించి టైజర్ ట్రైలర్‌కు విశేష స్పందన లభించిందన్నారు. కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలు కూడా విజయాన్ని సాధిస్తాయని అన్నారు. చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా విద్యార్థులను కలిసినప్పుడు విశేష స్పందన లభించిందని చెప్పారు.



నగరం అభివృద్ధి చెందాలంటే

సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలి

27వ డివిజన్లో బాబూరావు ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడను అభివృద్ధికి కేంద్రంగా మారుస్తామని చెప్పి, నేడు గంజాయి, మత్తు పదార్థాల కేంద్రంగా ప్రభుత్వం మార్చిందని, నగరం అభివృద్ధి చెందాలంటే సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు అన్నారు. మద్యాన్ని నియంత్రించడంలో ఆనాడు టిడిపి, నేడు వైసిపి వైఫల్యం చెందాయని అన్నారు. విజయవాడ 27వ డివిజన్ దుర్గాపురం బావాజీ పేట తదితర ప్రాంతాల్లో మార్పు కోసం సిపిఎం పాదయాత్ర ఇంటింటి ప్రచారం కొనసాగింది. స్థానిక ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరంలో బ్లేడ్ బ్యాచ్‌లు చెలరేగి పోతున్నా అరికట్టలేని పాలకులున్నారని అన్నారు. నగరంలో ప్రజలకు రక్షణ కరువు, రౌడీలు, గుండాలకు పాలకులు ఆశ్రయమిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత దూషణలు, బెదిరింపులతో వాతావరణాన్ని వైసిపి, టిడిపి నేతలు కలుషితం చేస్తున్నారని అన్నారు. మద్యాన్ని దశలవారీగా నిషేధిస్తామని హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. నగరంలో మద్యం దుకాణాలను, బార్లను పెంచి పోషించిందన్నారు. అధికార పార్టీ నేతలే ఇందులో కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. గతంలోని తెలుగుదేశం ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చేసిందన్నారు. విశాఖపట్నంలో గంజాయి, డ్రగ్స్ పట్టుబడిన నేరాన్ని వైసిపి, బిజెపి, తెలుగుదేశం నాయకులు ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలను, ప్రతిపక్షాలను అణిచివేయటానికి ప్రభుత్వం పోలీసులను వినియోగిస్తోందన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంపై దృష్టి లేదన్నారు. మహిళలకు రక్షణ కొరవడుతున్నదన్నారు. యువతను సన్మార్గంలో నడిపిస్తామన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ సిపిఎంను ఆదరించాలని, అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్, మల్లంపల్లి శివ, మురళి, సుప్రజ, ఆశ, షకీలా, శివలింగం పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ



వర్కర్స్‌తో మాట్లాడుతున్న బాబూరావు

నకిలీ విత్తనాలతో తిప్పలు

కంపెనీ విత్తనం అన్నారు... లాభసాటిగా ఉంటుందన్నారు.... విత్తనం మాది.... పంట ఫలితం మీది అంటూ భరోసా కల్పించారు. దిగుబడి కాలం కేవలం 120 రోజులు మాత్రమే అనే నమ్మించారు. నమ్మిన రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. తీరా చూస్తే.... విత్తనం నాశిరకం అని తేలింది. మోసపోయామని తెలిసింది. ఇదీ జుజ్జూరు గ్రామంలోని మొక్కజొన్న పంట వేసిన రైతుల ఆవేదన

ప్రజాశక్తి - వీరులపాడు : నూజివీడు వారి విన్నర్ అనే రబీ రకం విత్తనం కంపెనీ యాజమాన్యం రైతులతో అవగాహన కార్యక్రమం పెట్టి ఎకరానికి 40 క్వింటాలు దిగబడి వస్తుందని రైతులకు లాభసాటిగా ఉంటదని భరోసా కల్పించారు. కంపెనీ యాజమాన్యం వారు సూచించిన ప్రకారం మొక్కజొన్న పంట సాగు చేశారు రైతులు తెలిపారు. మొక్కజొన్న పంట దిగుబడి కాలం 120 రోజులు లో వస్తుందని రైతులకు తెలిపారు. మాదిరాజు వెంకటేశ్వరరావు, మద్దాల లక్ష్మయ్య, సింగంశెట్టి కోటయ్య జుజ్జూరు గ్రామ రెవెన్యూలో జుజ్జూరు గ్రామంలో నలుగురు రైతులు 15 ఎకరాలు మొక్కజొన్న సాగు చేశారు. రైతులు నవంబర్ 15వ తేదీన తమ వ్యవసాయ భూముల్లో ఈ విత్తనాన్ని సాగు చేసాం సరైన నీటి తడులు సమరక్షణ యాజమాన్యంతో ఎంతో పెట్టుబడి పెట్టి మొక్కజొన్న సాగును చేసినప్పటికీ కంపెనీ యాజమాన్యం ఇచ్చిన కాలపరిమితి పూర్తవుతున్నప్పటికీ మొక్కజొన్న దిగుబడిలో కంకి సైజు సక్రమంగా లేదు. మొక్కజొన్న కంకి పూర్తిగా విత్తనం పట్టకపోవడం లోపాలు కనిపిస్తున్నాయి. పంటకాలం పూర్తి అవటం మొక్కజొన్న పంట ఎండిపోయే దశలోకి వస్తున్నప్పటికీ కూడా పంటలు ఎలాంటి మార్పు రాలేదు. రైతులు నూజివీడు కంపెనీ వారికి విత్తనంలో ఏదో లోపం జరిగిందని తమకు పూర్తిస్థాయిలో నష్టం జరుగుతుందని తెలిపారు. ఒక్కసారి తమ పంట పొలాలను పరిశీలించి తమను ఆదుకోవాలని కోరారు. అయినా తమ పంట పరిశీలించకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు తెలిపారు. ఇదే విషయాన్ని మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లగా నూజివీడు విత్తన కంపెనీ వారికి తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు రైతులు. ఇదేమిటనే ప్రశ్నిస్తే విత్తన కంపెనీలో ఎలాంటి లోపం లేదదని, పంట వేసిన భూమిలోనే లోపాలు ఉన్నాయని తప్పించుకునే మాటలు చెబుతున్నారంటూ రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. కంపెనీకి సంబంధం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నార. ‘మీ ఇష్టం వచ్చిన వాళ్ల దగ్గరికి వెళ్లి చెప్పుకోండి మాకేమి భయం లేదు’ అని రైతులని బెదిరిస్తున్నారు. నకిలీ విత్తనాల వల్ల జరిగిన నష్టాన్ని వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి నష్టపోయిన ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

నకిలీ విత్తన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

విత్తన కంపెనీలు వ్యవసాయ అధికారులు రైతులు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విత్తన కంపెనీపై చర్యలు తీసుకోవాలని సాగు రైతులు కోరుతున్నారు నూజివీడు విత్తన కంపెనీ చర్యలు తీసుకోవాలని కవులు రైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి డిమాండ్ చేశారు.



ఎదుగుదల లేని మొక్కజొన్న పంటను చూపుతున్న రైతులు